## వికారాబాద్ జిల్లాకు రూ.40 కోట్లు నిధులు విడుదల

### -ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపిన మంత్రి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన విధంగా నియోజకవర్గానికి రూ.10కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలోని 4 నియోజకవర్గాల అభివృద్ధికి 40 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల తరుపున ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంత్రి సబితారెడ్డి దన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో ఆర్థిక శాఖ నిధులు విడుదల చేస్తూ జీవోను జారీ చేసిందని మంత్రి తెలిపారు.వికారాబాద్,తాండూర్ ,పరిగి ,కొడంగల్ నియోజకవర్గాలకు రూ.10 కోట చొప్పున నిధులు విడుదల అయ్యాయని మంత్రి తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## అభివృద్ధి పనుల సమాచారాన్ని సక్రమంగా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి

### -జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల

**వికారాబాద్,అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీలకు అవార్డుల కోసం ఎంపిక చేసిన 54,మోడల్ గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనుల సమాచారాన్ని సక్రమంగా ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల,అన్నారు మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత జిల్లా అధికారులతో జాతీయ పంచాయతీ అవార్డు కార్యాచరణ పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 566, గ్రామ పంచాయతీల నుండి మోడల్ గ్రామ పంచాయతీలుగా 54, జిపిలలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు సంబందించిన డాటా ఎంట్రీ పలు తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు.వీటి ఆధారంగా ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపిక కోసం కేంద్ర ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వస్తారని, అప్లోడ్ చేసిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మనఊరు -మనబడి క్రింద చేపడుతున్న పనులు వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని,ఇట్టి పనుల పురోగతిపై బుధవారం మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు అన్నింటిని గ్రౌండింగ్ ప ులు పూర్తి చేయాలని సూచించారు.వరి ధాన్యం సేకరణకు జిల్లాలో 121, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు.ప్రతి మండలానికి ఒక ఇంచార్జి అధికారిని ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బంది లేకుండా వరి ధాన్యం రైతుల నుండి సేకరించాలన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డిఆర్‌డిఓ కృష్ణన్, డీపీవో మల్లారెడ్డి, జిల్లా వైద్య అధికారి పలాన్‌కుమార్, డిఇఓ రేణుకదేవి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అనీల్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలితాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో మునుగోడు కరెన్సీ మూటలు...?



**మాడ్గుల, అక్టోబర్18,ప్రభాతవార్త:-**

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న మునుగోడు ఎన్నికల అభ్యర్థుల కరెన్సీ మూటలను పరిసర ప్రాంతమైన మాడ్గుల,చింతపల్లి మండలంలో దాస్తున్నట్లు విశ్వసనియా సమాచారం.రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలు జరిగిన ఆ ప్రాంతం అంత మందు,మత్తులతో ఓటర్లకు ఖజానా బ్యాగ్‌లతో ఇద్దరు చొక్కల లీడర్లు నెల రోజుల ముందు నుండే మునుగోడుకు చేరుకున్నారు.చోటా,మోటా నాయకులు నుండి దేశ,రాష్ట్ర నాయకులు సైతం అక్కడే మక్కం వేశారు.గల్లీకో నాయకుడిని నియమించి గల్లీలో ఉన్న ఓటర్లను లోబరుచుకోవడానికి ముక్క,చుక్కలతో పాటు కరెన్సీ మూటలతో ప్రలోభాలకు గురిచేస్తున్నారు.దేశంలో ఎక్కడ ఉపఎన్నికలు జరిగిన తెలంగాణలో జరిగే ఉప ఎన్నికలను మించి పోలేవు.నాయకులకు ఎప్పుడు లేని ప్రేమ, ఆప్యాయత,అభివృద్ధి ఉప ఎన్నికలు రాగానే గుర్తుకు వస్తాయి. దీంతో మునుగోడు ప్రాతంలో మకాం వేసిన నాయకులు కరెన్సీ నోట్ల కట్టలను మునుగోడు పరిసర ప్రాంతం అయిన మాడ్గుల, చింతపల్లి మండలలోని నమ్మకమైన కార్యకర్త ఇండ్లల్లో,నాయకుల గెస్ట్‌హజ్‌లలో కరెన్సీ మూటలను దాచిపెట్టి మునుగోడు ప్రాంతానికి అదునుచూసుకుని తరిలించేందుకు పన్నాగాలు పందుతున ్నట్లు విశ్వాసనీయ సమాచారం.మునుగోడ ఉప ఎన్నికలలో గెలిచెందుకు ఓ జాతీయపార్టీ కరెన్సీ నోట్ల కట్టలను దాచినట్లు తెలుస్తుంది. మాడ్గుల మండలంలోని పలువురు జాతీయ పార్టీ,రాష్ట్ర పార్టీ నాయకులు,కార్యకర్తలు మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొటున్నారు.తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు నానాతంటలు పడుతున్నారు.ఇందులో బాగంగానే మాయమాటలు,గతంలో చేసిన అభివృద్ధి,నోట్లకట్టలు ఆశ చూపి ప్రసంగాలు,సమావేశాలు రాత్రి వేలలో వ్యక్తిగతంగా ఓటర్ల ఇంటి వద్దకు వేలి క్యాష్ ఇచ్చి కాచ్ చేసుకుటున్నట్లు బలంగానే వినిపిస్తునాయి.మాడ్గుల మండలంలో కొన్ని గ్రామాలలో ముఖ్యనాయకులను ఎన్నిక చేసుకుని ఆనాయకులకు ముందుగానే నజారానా అప్పజేపి కోట్ల రూపాయలను వారి ఇండ్లడలో ముటాలు కట్టి దాసిపేట్టి నాయకులు సంబరపడుతూ మునుగోడుకు ఎప్పుడు..

ఎలా తరలించాలని తపనతో ఆరాటపడు తున్నారంట.ఎన్నికలకు డబ్బులను తరలించి అభ్యర్థిని గెలించాలని తపనతోపాట్టు పట్టుబడుతామని భయంతో ఎలా తరతించాలని మధన పడుతున్నట్లు తెలుస్తుంది. తరలిస్తారా పట్టుబడుతారా లేక నాయ కుల మూ టలతో బాగుపడు తారా లేదా మూటల మాట ఉట్టి మాటేనా వేచిచూదాం.

## దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలి

### -ప్రభుత్వ అధికారుల చేత లబ్దిదారులను ఎంపిక చేయాలి
### -28న ఇందిరాపార్కు వద్ద దండోరా మహాధర్నా
### -జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 18, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం తొలగించాలని, ప్రభుత్వ అధికారుల చేత లబ్దిదారులను ఎంపిక చేయాలని మేడ్చల్ జిల్లా ఎంఆర్‌పిఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి నిరసన తెలిపి ఆ తరువాత కలెక్టరేట్‌లోని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డిని ఛాంబర్‌లో కలిసి వారు దళితబంధు పథకంలో లబ్దిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల ప్రమేయం ఉండరాదని వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలిపి ధర్నా చేశారు. దళితబంధు లబ్దిదారుల ఎంపిక కలెక్టర్ ద్వారా జరపాలని అన్నారు. దళితబంధు పథకంలో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలన్నారు. దళితబంధు పథకం అమలుపై దళిత సంఘాలతో అధ్యయనం చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పలువురు డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేదీన నగరంలోని ఇందిరాపార్కు వద్ద దండోరా మహాధర్నా జరుగనున్నట్లు వారు వివరించారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి దళితబంధు లబ్దిదారుల ఎంపికపై స్పష్టత ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మిసాల మల్లేశ్‌మాదిగ, ఉపాధ్యక్షులు బక్కోని నర్సింగ్‌రావు, ఉద్దెమర్రి లక్ష్మి మహిళా అధ్యక్షురాలు, జిల్లా నాయకులు గంగారం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 22 కిలోల గంజాయి పట్టివేత

**కీసర, అక్టోబర్18,ప్రభాతవార్త:**

22 కిలోల గంజాయిని కీసర ఓఆర్ఆర్ వద్ద మంగళవారం కీసర పోలీసులు పట్టుకున్నారు.సిఐ రఘువీర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం షేక్ ఫరీద్ ఇక్బాల్ అదిలాబాద్ నుండి హైదరాబాద్‌కి వచ్చి క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.షేక్ మున్నీర్,షేక్ మహ్మద్,గట్టు సమ్మయ్యలను పరిచయం చేసుకున్నాడు.షేక్ ఫరీద్ ఇక్బాల్ తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలకు గంజాయిని తరలించడంలో మునిగిపోయాడు.తదనంతరం నలుగురు కలిసి గంజాయి వ్యాపారం చేద్దామని నిర్ణయించుకున్నారు.పక్కా ప్లాన్ ప్రకారం ఆంద్రా,ఒడిశా సరిహద్దుల నుండి అతి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలలోని జహీరాబాద్,నారాయణఖేడ్‌లోని నిరుపేదలకు అమ్ముతున్నారు.ఏప్రిల్ 22,2022లో డిటెన్యూలు 78 కిలోల గంజాయిని సేకరించి దానిని కీసరకు తీసుకువచ్చి కారులో డంప్ చేసి కీసర పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో ఉంచారు.పక్కా సమాచారంతో పోలీసులు ఓఆర్ఆర్ వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించి జహీరాబాద్‌కు రెండు కార్లలో గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకున్నారు.షేక్ ఫరీద్‌ను నాచారం పోలీసులు అరెస్టు చేసి అతని నుండి 22 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు.రాచకొండ సిపి మహేష్ భగవత్ ఆదేశాల మేరకు కీసర సిఐ రఘువీర్‌రెడ్డి వీరిపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నలుగురు పేకాట రాయుళ్ళపై కేసు నమోదు

**పెద్దేముల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

నలుగురు పేకాట రాయుళ్ళపై కేసు నమోదు అయిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం..జిల్లా టాస్క్‌పోర్స్,పెద్దేముల్ పోలీస్ విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం రాత్రి మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో నూతన నిర్మాణపు పనులు చేపడుతున్న ఇంటిలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగిందని అన్నారు. వారి వద్ద నుంచి రూ.10.380 రూపాయిలతో పాటు మూడు సెల్‌పోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## బైక్ చోరీ

**మేడ్చల్, అక్టోబర్ 18. ప్రభాతవార్త :** ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులో ఎత్తుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి చెందిన దుద్దు మాణిక్యరావు తన ఇంటి ముందు రాత్రి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను పార్కు పడుకున్నాడు. ఉదయం చూడగా ఆ బైక్ కనపడలేదు. చుట్టుపక్కల వెతికినా కనపడక పోవడంతో, ఇండి ముందు ఉన్న సీసీ కెమరాలో పరిశీలించాడు. మద్య రాత్రి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ హ్యాండిల్ తాళం పగులగొట్టి ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. ఈ విషయమై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# ఫోన్‌చేస్తే ఎత్తరు... ఆఫీస్‌కు వెళ్తే దొరకరు

### -అదృష్ట శక్తిగా హిమాయత్‌నగర్ పోస్ట్‌మ్యాన్
### -పోస్ట్ ఆఫీస్ ఉందా అంటున్న స్థానికులు
### -లెటర్‌లు వచ్చి నెలలు గడుస్తున్న గమ్యం చేరని ఉత్తరాలు

**మొయినాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**

కొన్ని వందల ఫోన్‌లు చేసినా ఎత్తదు సరే అని ఫోస్ట్ ఆఫీస్‌కు వెళ్తే ఎప్పుడు చూసినా మూసి ఉంటుంది. నెలలకు తరబిడి ఫోస్టులు వచ్చిన పట్టించుకోని అదృష్ట శక్తిగా హిమాయత్‌నగర్ ఫోస్ట్‌ఆఫీస్ ఇన్‌చార్జ్ నిర్వహకం, వివరాల్లోకి వెళ్తే మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలోని ఫోస్ట్ ఆఫీస్ ఇన్‌చార్జ్‌గా ప్రియాంక విధులు నిర్వహిస్తున్నారు, కాని ఇక్కడ ఫోస్ట్ ఆఫీస్ ఉందా అంటున్న స్థానికులు ఎన్నో సంవత్సరాల తరబడి హియాత్‌నగర్ గ్రామంలో ఫోస్ట్ ఆఫీస్ ఉంది. కాని ఆ ఫోస్ట్ ఆఫీస్ ఎప్పుడు చూసిన తాళం వేసి ఉంటుంది. ఎంతో మంది గ్రామంలోని స్థానికులకు ఉత్తరాలు వచ్చినా, లేదా ఏదైనా ఫోస్ట్ కోరియర్‌లు వచ్చినా బ్యాంకుల నుండి ఖాతాదారుల డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు వచ్చినా ! అవి గమ్యం చేరడం అదమ్యగోచరంగా మారింది. చాల రోజుల నుండి స్థానికులు గ్రామస్థులు ఎంతో మంది తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. గ్రామస్తులు ఫోస్ట్ ఆఫీస్‌కు వెళ్తే ఎప్పుడు చూసినా తాళం వేసి ఉంటుందంటున్నారు. పోస్ట్ ఆఫీస్‌లో ప్రియాంక ఇన్‌చార్జ్‌గా ఉన్నారని తెలిపారు. ఎన్నో వందల ఫోన్‌లు రోజుల తరబడి చేసినా ఫోన్ ఎత్తదు తిరిగి ఫోన్ చేయదు అనే వాదనలు వినిపిస్తున్నారు, మంగళవారం వార్త రిపోర్టర్ అక్కడికి వెళ్లి చూడగా ఫోస్ట్ ఆఫీస్ తాళం వేసి ఉంది. విద్యార్థులకు విద్యావ్యవస్థకు సంబంధించిన లేటర్లు విద్యార్థులు రాసిన ర్యాంకు కార్డులు, కళాశాలలకు సంబంధించిన ఉత్తరాలు ఇలా గ్రామస్తులకు, ఎన్నో నిత్యం తపాల కార్యాలయంతో ముడిపడి ఉంటాయి. ప్రపంచం ఎంతో ముందుకు అభివృద్ధి చెందినా, ఇంటర్‌నెట్, ఈమేల్ లాంటి అడ్వాసు సేవలు అందుబాటులో ఉన్నా నేటికి ఫోస్ట్ ఆఫీస్‌కు మాత్రం ఎలాంటి విలువలు తగ్గలేదు ఏదైనా కోర్టుకు సంబందించిన ఉత్తరాలైనా ఈమేయిల్ ద్వార కాకుండా నోటుసీలు, ఫోస్ట్ ద్వారనే బాధితులకు చేరుతాయి, ఉత్తరాలతో మాత్రమే నిజమని నమ్మే వ్యవస్థ ఉండగా, నిర్లక్ష్యంతో హిమయత్‌నగర్ ఫోస్ట్‌ఆఫీస్ ఇన్‌చార్జ మాత్రం ఎప్పటికి ఫోన్ ఎత్తదు, ఫోస్ట్ ఆఫీస్ తెరవదని గ్రామస్తులు చెపుతున్నారు. అసలు మా గ్రామంలో ఫోస్ట్ ఆఫీస్ ఉందా! అంటున్నారు గ్రామాస్థులు, తన పై పిర్యాదు చేయడానికి సంబధిత అధికారులు ఎవరో మాకు తెలియడంలేదంటున్నారు. తక్షణమే హిమాయత్‌నగర్ ఫోస్ట్ ఆఫీస్ ఇన్‌చార్జ్ ప్రియాంక పై అధికారికంగా పోస్ట్ ఆఫీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు, లేదా వెంటనే వేరే ఎవరినైనా ఇక్కడ మా గ్రామానికి క్రోత్తవారిని మార్చి మా ఉత్తరాలను గమ్యనికి చేరవేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అంటున్నారు. ఉత్తరాలు వస్తే ఉత్తరం పై ఉన్న అడ్రస్‌కు ఉత్తరాన్ని చేరవేయాలి, కాని మా గ్రామంలో మొత్తం విరుద్దంగా ఉందంటున్నారు, ఒక వేళ సమయానికి ఉత్తరమందకపోతే ఎన్నో ముఖ్యమైన పనులతో బ్రతుకులే అస్థగస్తమయే పరిస్థితి లేక పోలేదు, వెంటనే చర్యలు చేప్పట్టాలని గ్రామస్తుల, బాధితుల డిమాండ్.





## ఘనంగా శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం

### -పాల్గొన్న భక్తజనం..జరిగిన ప్రత్యేక పూజలు
### -నేడు సామూహికంగ బోనాలు..ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కల్యాణోత్సవం ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. మంగళవారం ఉదయం శామీర్‌పేటలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడసంఘం వారి ఆధ్వర్యంలో శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్స వం ఘనంగ జరిగింది. 5వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో అమ్మవారి కల్యాణోత్స వంను నిర్వహించారు. కల్యాణోత్స వం కార్యక్రమంలో భక్తజనం, ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొని శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. అమ్మవారి కల్యాణోత్స వాన్ని పురస్కరించుకుని భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదే విధంగ 5వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని బుధవారం రోజున శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారికి సామూహికంగ బోనాలు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం జరుగనుంది. అయితే మూడు రోజుల నుంచి శామీర్‌పేట గ్రామంలో శ్రీరేణుకా ఎల్లమ్మ పండుగను జరుపుకుంటున్నందున పండుగ వాతావరణంతో, అమ్మవారి భక్తి శ్రద్దలతో, భక్తిపాటలతో, ఒగ్గు వారి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం అంతా సందడిగా మారింది. ఆలయం భక్తుల రద్దీతో కొనసాగుతుంది. ప్రతి ఏటా గత ఐదేళ్ల నుంచి శ్రీరేణుకా అమ్మవారి మహోత్స వాలు నిర్వహించుకోవటం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.



శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ వారి ఆలయం పూజలు జరుగుతున్న దృశ్యం

శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగ కొలువుధీరి పూజలు అందుకుంటున్న శ్రీరేణకా ఎల్లమ్మ అమ్మవారి దృశ్యం

## భారత్ జోడో యాత్రకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ - షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం
### - భారత్ జోడో పాదయాత్ర పోస్టర్ విడుదల

**షాద్‌నగర్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త) :**

దేశంలో అవినీతి పాలన, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన వల్ల అటూ దేశంలో, ఇటూ రాష్ట్రంలో ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారని, వీరి ఆగడాలను అరికట్టి ప్రజలకు స్వేచ్చను ఇవ్వడానికే కాంగ్రె స్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి రాహుల్ భారత్ జోడో పాదయాత్ర వాల్ పోస్టర్‌ను వీర్లపల్లి శంకర్ విడు దల చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు అంతా ఏకం కావాల్సి న సమ యం ఆసన్నమైందని, అంతర్గాత విబేదాలు పక్కన పెట్టి ప్రతి ఒక్కరు కదలి వచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని వీర్లపల్లి శంకర్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ నెల 29న షాద్ నగర్ నియోజకవర్గంలోకి ప్రవేశించే రాహుల్ గాంధీ పాదయాత్ర రాత్రి బస ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి శివారులో ఏర్పాటు చేశామని, అనంతరం ఉదయం 6.30 గంటలకు యాత్ర కొనసాగిస్తూ 10 అంశాలపై స్థానికంగా చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. అనం తరం నందిగామ, కొత్తూరు మండలాల మీదుగా సాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరై కార్యకర్తలకు, నాయకులకు భారత్ జోడో యాత్ర విజయవంతం చేయడానికి దిశ, నిద్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చౌదరిగూడ మండల పార్టీ అధ్యక్షుడు రాజు, నందిగామ ఎంపీటీసీలు కుమారస్వామిగౌడ్, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం, కొమ్ము కృష్ణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ జాకారం శేఖర్, డైరెక్టర్ అంజిబాబుయాదవ్, ఎల్లంపల్లి సర్పంచి కిష్టయ్య, సత్యం రెడ్డి, చౌదరిగూడెం ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, కందివనం సింగిల్ విండో డైరెక్టర్ నర్సింలుగౌడ్, గుట్ట రాజు, మొగిలిగిద్ద గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, వార్డు మెంబర్ తబ్రీజ్, మాలిక్, రఘు, లతీఫ్, బ్యాగరి వెంకటేష్, హాజీపల్లి ఉప సర్పంచి సుదర్శన్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, శివ, బుగ్గ శ్రావణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

## శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకే పోలీసుల తనిఖీలు

### -కార్డెన్ సెర్చ్ తనిఖీల్లో పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి



పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వాహనాలు

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 18 (పభాతవార్త):**

శాంతియుత వాతావరణాన్ని నెలకోల్పేందుకే కార్డెన్ సెర్చ్‌తో తనిఖీలు నిర్వ హించడం జరుగుతుందని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం కొడంగల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో డీఎస్పీ కరుణాసా గర్‌రెడ్డి, కోడంగల్ సీఐ బి.శంకర్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, 100 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలోని ఇళ్లను పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాలపై అడిగి తెలుసుకున్నారు. సరైన పత్రాలు లేని 1 ఫోర్ వీలర్, 3 ఆటోలు, 35 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. అనంతరం పట్టుబడిన వాహనాలను స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ సందర్బంగా డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం శాంతియుత వాతావరణం నెలకోల్పడమేనని, ఎవరినీ ఇబ్బంది పెట్టేం దుకు కాదన్నారు. కాలనీల్లో అనుమానస్పద వ్యక్తులు, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి నేరాలు, అసాంఘిక కార్యకలపాలకు పాల్పడేందుకు అవకాశం ఉండటంతో అట్టి వారిపై పోలీసుల ప్రత్యేక నిఘాతో ఎప్పటికప్పుడు తనిఖీల తో ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. చట్టబద్ధంగా ఉండే వారికి కార్డెన్ సెర్చ్‌తో భయం ఉండదని, నేరాలకు పాల్పడే వారిలో భయం నెలకొంటుందన్నారు. పోలీసుల తనిఖీలో పట్టుబడిన వాహనాలకు అన్నీ ప త్రాలు సరిగా ఉంటే అందించడం జరుగుతుందని, పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్డెన్ సెర్చ్‌లో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, చన్‌గోముల్, దోమ ఎస్సైలు ఏ.రవి గౌడ్, రమేశ్‌కుమార్, నయిముద్దీన్, భీంకుమార్, విశ్వజాన్‌తో పాటు ఆయా మండలాల పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను పరిరక్షించాలి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 18,(ప్రభాతవార్త):**

కార్మిక చట్టాలను పరి రక్షించాల్సి న భాద్యత అందరి భాద్యతని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలో సీపీఐ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హాక్కులను కేంద్ర ప్రభుత్వం కారాస్తుందని అన్నారు. కార్మిక చట్టాలనకు కేంద్ర పభ్రుత్వం కాలరాస్తుందని పెర్కోన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 40 కార్మిక చట్టాలను కాలరాసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటేష్, బాల్ రాజు, చెన్నయ్య, మొగులయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగయ్య

## క్రీడల ద్వారా యువతకు స్నేహ భావం పెరుగుతుంది
-ఐక్యత ఫౌండేషన్ ఆర్గనైజర్ వరప్రసాద్ రెడ్డి



గెలుపొందిన జట్టు సభ్యులతో వరప్రసాద్‌రెడ్డి, తదితరులు

**తలకొండపల్లి అక్టోబర్18, ప్రభాతవార్త :** యువతీ యువకులు అందరూ క్రీడల ద్వారా వారికి స్నేహభావం పెరుగుతుందని ఐక్యత ఫౌండేషన్ ఆర్గనైజర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. విజయదశమి సందర్బంగా తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...యువకులకు క్రీడా పోటిల ద్వారా స్నేహ భావంతో పాటు మానసిన ఉల్లాసం పెరుగుతుందన్నారు. గత పాతకాలపు కళలను వెలికి తీసే విధంగా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. అనంతరం గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద 16వేల రూపాయలు, రెండో బహుమతి 8వేల రూపాయలు, మూడో బహుమతి కింద 5వేల రూపాయల నగదును మరియు షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాదాయ పల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి, వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, ఫుల్ సింగ్ తండా సర్పంచ్ రాజు, రమేష్ నాయక్, చంద్రశేఖర్, మహేష్, గ్రామస్తులు, పేరు రుమల రాములు, పరమేష్‌తో పాటు యువకులు సురేష్, విజయ్, బబ్లూ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్18, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల చుక్కాపూర్ గ్రామపంచాయతీ ఎడవెల్లి గ్రామానికి చెందిన రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్, చుక్కాపూర్ రైతు కమిటీ అధ్యక్షుడు గుమకొండ మల్ రెడ్డి, గుద్దేటి కృష్ణయ్య, వార్డు మెంబర్ బుజ్జయ్య, నాయకులు శ్రీధర్ రెడ్డి, విష్ణు, శివుడు, సత్యం, శ్రీకాంత్, రమేష్, పుట్ట రాములు, తదితరులు పాల్గొన్నారు.

### పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**తలకొండపల్లి అక్టోబర్18, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని అవాంచ చెన్న కేశవరెడ్డి ,పోచారం రాజేందర్ రెడ్డి పత్తి, మొక్క జోన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గత రోజులుగా కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మావిపండు తెగులు కంకి నల్లి తెగులు వచ్చే ఆస్కరం ఉందని కావున ముందస్తు చర్యగా ట్రై సి స్ట్రోబిన్ ,టేబుల్ కొనజోల్, ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి నికిత, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు శ్రీరామరక్ష



చెక్కును అందజేస్తున్న జడ్పిటిసి అనురాధపత్యానాయక్

**ఆమనగల్లు, అక్టోబర్18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అవి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఆమనగల్లు జడ్పిటిసి అనురాధపత్యానాయక్ అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ముఖ్య మంత్రి కెసిఆర్ జాతీయ స్థాయి రాజకీయాలలోకి అడుగిడుతున్నారని, బిఆర్ఎస్ పార్టీని దేశ ప్రజలు ఆదరిస్తారన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఎల్. శ్రీనివాస్‌రెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ రూ.60వేలు మంజూరయ్యాయి. మంగళవారం స్థానిక వైస్‌ఎంపిపి జక్కు అనంతరెడ్డితో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈమేరకు జడ్పిటిసి అనురాధపత్యానాయక్ మాట్లాడుతూ దేశాభివృద్దిని కాంక్షిస్తూ టిఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ జాతీయ రాజకీయాలలోకి రావాలన్న నిర్ణయం హర్షించదగినదన్నారు. కార్యక్రమంలో ఎస్సిఎస్టి మానిటరింగ్ కమిటీ మెంబర్ పత్యానాయక్, అర్జున్‌రావు, సరితపంతునాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, రామకృష్ణ, వడ్డె వెంకటేశ్, యాదయ్య, శేఖర్, రమేశ్‌నాయక్ ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం
-చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్



చేవెళ్ళ ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యలపై చర్చిస్తున్న చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్

**చేవెళ్ళ, అక్టోబర్ 18, ప్రభాతవార్త** విద్యార్దుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో విద్యార్దుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ డీగ్రీ కళాశాలలో మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కెజీ టు పిజీ వరకు ఉచిత విద్య నందిస్తామని ప్రలోభాలు పలుకుతున్న సిఎం కెసిఆర్ పట్టించుకోవడంలేదన్నారు. ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనేక విద్యార్థుల సమస్యలపైన పోరాటం చేసి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. హాస్టల్‌లో వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యరంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎర్రవల్లి శ్రీనివాస్, కుమార్, రాజు, సాయిరాం విద్యార్దులు పాల్గోన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గెలుపు ఖాయం



మునుగోడు ఉప ఎన్నికలో ప్రచారం నిర్వహిస్తున్న టిఆర్ఎస్ నాయకుల దృశ్యం



మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ప్రతాప్‌రెడ్డి యువసేన నాయకులు

**నందిగామ మండల నాయకులు**

నందిగామ అక్టోబర్18, ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకంగా మారినా మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని నందిగామ మండలం చెగూరు సింగిల్ విండో చైర్మన్ గోర్లపల్లి అశోక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఆదేశాల మేరకు కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డిలతో కలిసి మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఆశీర్వదిస్తున్నారని, ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో నందిగామ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

**షాద్‌నగర్ నాయకులు**

**షాద్‌నగర్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త) :** మునుగోడు ఎన్నికలు సమీపిస్తుండటంతో టిఆర్ఎస్ పార్టీ తమ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారంలో వేగం పెంచింది. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ప్రతి మండలం నుంచి సుమారుగా 100 మందికి పైగా ముఖ్యనాయకులు మునుగోడు ప్రచారానికి తరలి వెళుతున్నారు. మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో టీఆర్ఎస్ నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పిలుపు మేరకు ఎంపీపీ రవీందర్‌యాదవ్ అధ్యక్షతన మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలో టీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ యాదవ్ స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ...అభివృద్ధి చెందాలంటే టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరుతున్నాయని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు సీనియర్ నాయకుడు దేవేందర్, కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, తదితర సీనియర్ నాయకులు పాల్గొని ఓటర్లను టీఆర్ఎస్‌కే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

**మునుగోడులో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి యువసేన ప్రచారం...**

మునుగోడు ఎన్నికల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి యువసేన నాయకులు టీఆర్ఎస్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మంగళవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పిలుపు మేరకు ప్రతాప్‌రెడ్డి యువసేన నాయకులు మునుగోడుకు తరలి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు టీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించి వారిని టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు నాగరాజు, విజయ్, ప్రవీణ్, నర్సింహా, రాజు, కిరణ్, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికతతోనే సమాజాభివృద్ధి : ఎమ్మెల్యే




డ్వాక్రా సంఘాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** మహిళా సాధికారికతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మహిళా సమాఖ్య భవనంలో మంగళవారం మండల పరిధిలోని 15 డ్వా క్రా సంఘాలకు రూపాయాలు మూడు కోట్లు, పురపాలక పరిధిలో డ్వాక్రా సంఘాలకు, వ్యక్తిగత రుణాలు ఇరవై ఒక లక్షల వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో పిలుపునిచ్చారు. మహిళలు విద్యాఉద్యోగ వ్యాపార రంగాల్లో రాణించి స్వయం సమృద్ధి సాధించాలన్నారు. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వం అందించే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డీజీఎం శ్రీదర్‌బాబు, మేనేజర్ రామచంద్ర భూషణ్, ఎపీఎం భీమయ్య, అనూష, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రమౌళి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మాజీ ఎంపీటీసీ పాపారావు, టీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ వాసుదేవ్, నాయకులు సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**రాజేందర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

శంకర్‌పల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన బుజ్జ రాజేందర్‌రెడ్డి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య బుజ్జ రాజేందర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలి
-జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరావు

**శంషాబాద్ అక్టోబర్18, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన వైద్యం చికిత్సలు అందించాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరావు, సూచించారు. శంషాబాద్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం రాజేంద్రనగర్ వైద్య అధికారులు సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రులకు చికిత్సల నిమిత్తం వచ్చే వారికి మెరుగైన వైద్యాన్ని అందించి వారిలో మనోధైర్యాన్ని నింపాలని అన్నారు. ముఖ్యంగా గర్బిణి స్త్రీలకు జాగ్రత్తగా వైద్య సేవలు అందించాలని సూచించారు. అంటు వ్యాధులు చూడకుండా జాగ్రత్తలు తీసుకుని వ్యాధి నిరోధక టీకాలను సకాలంలో ఇవ్వాలని సూచించారు. సమావేశంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సృజన, డాక్టర్ రాకేష్, డాక్టర్ స్వర్ణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

### పత్తిపంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**మెదక్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** రేగోడ్ మండల పరిధిలోని లింగం పల్లి గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారి జావీద్, వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కేమార్ క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించడం జరిగింది. గత 2, 3 రోజులుగా వర్షాలు కురవడంతో పత్తి పంటలో మొక్కల పెరుగుదల లేక గిడసాబారి, కాయలు తక్కువగా ఏర్పడి దిగుబడి తగ్గడం జరుగుతుంది. అంతేకాక అధిక వర్షాల వల్ల పత్తిపంట పూజేరియా ఎండు తెగులు సోకడం, కాయలు అనేవి గోధుమ రంగు నుండి నలుపు రంగులోకి మారడం జరిగింది. దీని నివారణకు పత్తిపంట పైన మంకోజేబ్ 30 గ్రామ్ లేదా కార్బండిజం 30 గ్రాములు, ప్లాంటమైసిన్ 1 గ్రామ్‌లతో కలిపి 10 లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు వారు సూచనలు ఇవ్వడం జరిగింది.

### అద్దె యంత్రాలతో రైతులకు లాభం

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా మండలా ల్లో ఏర్పాటుచేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్లు(అద్దె ప్రాతిపదికన యంత్రాలు) రైతులకు ఎంతో లాభదాయకంగా ఉన్నాయని జిల్లా ఫైనాన్స్ డీపీఎం సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట, రేగోడ్ మండలా ల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 8 మండలాల్లో రైతులకు తక్కువ ధరకే అధునాతన యంత్రాలను అద్దెకు ఇవ్వడం కోసం కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. త్వర లో మరిన్ని మండలాల్లో ఈ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధి కారులకు ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు యెహాన్, లక్ష్మణ్, సీవో సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పొంగుతున్న చెక్‌డ్యాంలు

**వెల్దుర్తి, అక్టోబర్18 ప్రభాతవార్త:** వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు హల్దీ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లు తుంది. ప్రాజెక్టు దిగువన హల్దీ వాగులో 9 చెక్‌డ్యాంలు ఉండగా వాటిలో సైతం భారీగా నీరు చేరడంతో మత్తడి పోస్తున్నాయి. దీంతో పాటు చెరువులు, కుంటలు సైతం భారీగా నీరు చేరడంతో జల కళను సంతరించుకొని అలుగు పోస్తున్నాయి. రైతులు వర్షా లు పడుతుండటంతో చేతికి అందివచ్చిన వరి పంట దెబ్బతింటుందని, ఇలాగే వర్షాలను కురిస్తే తాము నష్టాలను చవిచూడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

**మంచ్ మాక్స్ యువతకు స్ఫూర్తిని కలిగిస్తుంది**

నాగారం అక్టోబర్18, ప్రభాతవార్త : మంచ్ మాక్స్‌ను ఆవిష్కరించి సరికొత్త శైలిలో రశ్మిక మందన్నతో కలిసి నూతన ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది వినియోగదారులకు వారు అభిమానించే మంచ్‌ను ఎక్స్‌ట్రా క్రంచి, చాకో అనుభూతిని అందిస్తుంది. ఈ తాజా క్యాంపెయిన్ వినియోగదారులు ఆత్మవిశ్వాసంతో క్రంచ్‌గా ఉండేందుకు తమ రోజువారి అటిట్యూడ్‌లో మాక్స్ విశ్వాసాన్ని కనుగొనేలా చేయడాన్ని ప్రోత్సహిస్తుంది. హెడ్ రూపాలీ రతన్ మాట్లాడుతూ... ఉద్వేగ భరిత రుచులను గుర్తుండిపోయే క్యాంపెయిన్లను అందిస్తూనే ఉంది నూతన మంచ్ మాక్స్ ఎలివేటెడ్ టేస్ అనుభూతిని మాత్రమే కాకుండా యువతకు స్ఫూర్తి కలిగించగలుతామని అన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సంగారెడ్డి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** పేదవారికి ఎప్పుడు నేనున్నానని భరోసా కల్పిస్తూ, ఎన్నో సందర్భాలలో దోమడుగు సర్పంచ్ అభిశెట్టి రాజ శేఖర్ తనికి తోచిన సహాయం చేస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో మారు మూల పోచమ్మ మరణించినందున ఆమెకు సంతాపం తెలియజేస్తూ, ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకొని రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట పాలకవర్గ సభ్యులు ఎం రామ్‌రెడ్డి, రాజు, దోమడుగు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు కె మురళి, నాయకులు ఏ రాజు, ఎం వెంకట్‌రెడ్డి, ఆర్ శేఖర్, ఎ శ్రీనివాస్, ఎం సామయ్య పాల్గొన్నారు.

## ఉర్దూ భాష పట్ల వివక్ష తగదు
-కొడంగల్ మాజీ ఉప సర్పంచ్ ఎస్.ఎం. గౌసన్

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 18 ప్రభాతవార్త;** ఉర్దూ భాష పట్ల వివక్ష తగదని కొడంగల్ మాజీ ఉప సర్పంచ్ ఎస్.ఎం. గౌసన్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉర్దూ భాషను రెండో మాతృభాషగా గుర్తిస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ హామీ గానే మిగిలిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల పేర్లను తెలిపే బోర్డులపై ఉర్దూలో రాయాల్సి ఉన్నా... తెలుగు, ఇంగ్లీష్ భాషల్లోనే దర్శనం ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. ఓట్లు దండుకోవడం కోసం ముస్లింలకు మాయమాటలతో మభ్యపెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఉర్దూ భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎంపిపి సుదర్శన్ రెడ్డి ( ప్రభాతవార్త -ఘట్‌కేసర్ )



ఘట్‌కేసర్ పురపాలక సంఘం కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వేమనరెడ్డిని మంగళవారం శాలువాతో సన్మానించి 3వ సారి మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు తీసుకురావాలని కోరిన 1వ ,వార్డు కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి ( ప్రభాతవార్త -ఘట్‌కేసర్ )

## ప్రాథమిక విద్య పటిష్టానికే 'తొలిమెట్టు'
-జిల్లా విద్యాధికారి రమేష్

**కొల్చారం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** ప్రాథమిక దశలో విద్యా బోధన పటిష్టం చేయడానికి తొలిమెట్టు కార్యక్రమం అని మెదక్ జిల్లా విద్యాధికారి రమేష్ అన్నారు. మంగళవారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా కొల్చా రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్, సెక్టరు అధికారి సుభాష్‌లు సందర్శించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను అదే విధంగా విద్యార్థులు భాగస్వామ్యాన్ని, బోధనోపకరణాల వినియోగం, తొలిమెట్టు రికార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ విద్యా బోధన ప్రాథమిక స్థాయి నుండి పునాది లాంటిదని, ప్రాథమిక స్థాయిలో విద్యా బోధనను పటిష్టం చేయడానికి ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో తొలిమెట్టు కార్యక్రమం పకడ్బందీగా అమలు జరుగుతుందని అన్నారు. తొలిమెట్టుతో విద్యార్థుల్లో విద్యా బోధన మెరుగు పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, సీఆర్‌పీలు బొజ్జసంపత్, చౌరిగారి సాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### స్థానికులకే ఉద్యోగావకాశం కల్పించాలి

**కొల్చారం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండలపరిధిలోని చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపోలో స్థానికులకు ఉద్యోగావకాశం కల్పించాలని ఉప సర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ పుల్ల బోయిన మల్లేష్ డిమాండ్ చేశారు. చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో ముందు మంగళవారం స్థానికులు పెద్దఎత్తున ధర్నా చేశారు. స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పించాలని డీఎం నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎం నాగేశ్వరరావు స్పందిస్తూ స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అనంతరం ఉప సర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ నేత, సొసైటీ డైరెక్టర్ పుల్లబోయిన మల్లేష్‌లు మాట్లాడుతూ ఉపాధి అవకాశం లేక ఎంతో మంది ఉన్నత చదువులు చదువుకున్న యువత వలస పోతున్నారని, స్థానికంగా ఉన్న ఐఎంఎల్ డిపోలో మాత్రం స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ అవకాశం ఇస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్నవారికే ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నఘనపూర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన అధికారులు



పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతన్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 18, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ కిష్టారెడ్డి, ఎంపీడీఓ మహేష్‌బాబులు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. మండలంలోని జాకారం, ముష్టిపల్లి, చింతకుంట తాండ, వేపకుచ్చతాండ, చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు పాఠశాలల పని తీరు. ఉపాధ్యాయుల హాజరుపై విద్యార్థులను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**మొయినాబాద్, 18, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టాటా ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సోషల్ సైన్స్‌స్ తాందూరుకు చెందిన శాస్త్రవేతలు డా.ప్రవీణ్ కుమార్, డా.యమునా పీజి విద్యార్థులు మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు, పీజి విద్యార్దులు వారి విద్యా ప్రాక్టికల్‌లో భాగంగా గ్రామాల్లోని వివిధ రైతుల సమస్యలను వారి గూర్చి అధ్యయానం చేయడానికి గ్రామంలోని రైతులతో ముచ్చటించారు, విద్యార్దులు రైతులతో మాట్లాడుతూ రైతుల యొక్క ఆర్థిక, సామాజిక, స్థితిగతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు, వ్యవసాయంలో రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను, మార్కెట్ పరిస్థితులపై అడిగి తెలుసుకోని అధ్యయనం చేశారు, రైతులకు ప్రభుత్వం నుండి ఉన్నటువంటి స్కీంలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల వద్య డిఎటిటిసి ప్రదర్శన శాస్త్రవేతల ఆధ్వర్యంలో నిర్వమించారు, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారిణి రాగమ్మ, ఏఈవో కుమార్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత



విద్యార్థులకు యూనిపామ్స్ అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్18, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుండి మంజూరైన స్కూల్ యూనిఫామ్స్ రెండో విడత పాఠ్యపుస్తకాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. అనంతరం ఇటీవల పెద్దపల్లి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టెనికయిల్ పోటిలో అంగవైకల్యాని జయించి గెలుపొందిన అంజలి, వైష్ణవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్, ఉప సర్పంచ్ అజీజ్, కార్యదర్శి శరత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్, శేఖర్, పిఈటి పరమేష్, వార్డు సభ్యులు శ్రీను, విజయ్ కుమార్, యాదయ్య, పెంటయ్య గౌడ్, నాయకులు అభిలాష్ గౌడ్, రాజు, శేఖర్, పరంధాములు, రవి, బాల్ రాజు, సుల్తాన్, సాయి, కారోబార్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం



**తలకొండపల్లి అక్టోబర్18, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామంలో గత నెలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల హామి ఇవ్వడంతో మంగళవారం 50వేల రూపాయలను సర్పంచ్ హైమావతి రామస్వామితో కలిసి దేవాలయ కమిటీ సభ్యులకు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రామస్వామి, ఎల్లమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు ముదిగొండ పరశరాములు, పెంటయ్య, వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, ఫుల్ సింగ్ తండా సర్పంచ్ లలిత రాజు నాయక్, సురేష్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, చంద్రశేఖర్, కొండల్ ,జగన్, లక్ష్మణ్ నాయక్, గ్రామ యువకులు పర్షరాములు, యాదయ్య భాస్కర్, నరేష్, రాఘవేందర్, యాదయ్య, మైసయ్య, ప్రభాకర్, రాములు, పాల్గొన్నారు.

## రహదారిపై గుంతలను పూడ్చిన సర్పంచ్ తనయుడు
(వార్తకు స్పందన)

**నందిగామ అక్టోబర్18, ప్రభాతవార్త :** నందిగామ మండలం వీర్లపల్లి వెళ్లే రహదారిపై భారీ వర్షాలకు గుంతలమాయమైన రహదారిపై మట్టి పోసి చదను చేశారు. వీర్లపల్లి సర్పంచ్ చిందం రాములమ్మ తనయుడు చిందం నర్సింలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చిధ్రమైన రోడ్డు దుస్థితిపై ఈనెల అక్టోబర్ 15వ తేదిన గుంతలను వార్తకు స్పందించిన సర్పంచ్ చిందం నర్సింలు, శివశక్తి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ యాజమాన్యం ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డిలు మంగళవారం గుంతలమయమైన రహదారిపై ట్రాక్టర్లపై మట్టి తెచ్చి జేసిబి సహాయంతో చదును చేశారు. వర్షాలకు అస్తవ్యస్థమైన ,గుంతలు పడి వాహన చోదకులకు ఇబ్బందిగా మారిన రహదారిపై మట్టిపోసి ప్రమాదాలను అరికట్టడానికి చర్యలు తీసుకున్న సర్పంచ్ రాములమ్మను మరియు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని శివశక్తి స్పాంజ్ ఐరన్ పరిశ్రమ యాజమాన్యాన్ని గ్రామీణులు అభినందించారు.



చదును చేస్తున్న జేసిబి దృశ్యం

